

# చట్టం చుట్టమైంది...!

- సారంటే ఉన్నతాధికారులకు ప్రీతి!!
- బదిలీతోనే సరిపెట్టిన ఎండోమెంట్ అధికారులు
- బంగారం చిక్కినా క్లీన్ చిట్ ఇవ్వడమా?
- ఈఓ మోహన్‌రెడ్డి ఫిర్యాదు అవాస్తవమేనా?
- సామాన్యుడికో న్యాయం.... అవినీతి ఘనుడికో న్యాయమా?
- ఉన్నతాధికారుల తీరుపై భక్తుల అసంతృప్తి
- ప్రేక్షక పాత్రలో పాపన్నపేట ఆల్ పార్టీస్ లీడర్లు
- ఎంక్వైరీ రిపోర్ట్ బయటపెట్టాలని డిమాండ్



పాపన్నపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్: 'మనం' దినపత్రిక వరుస కథనాలకు స్పందించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఏడుపాయల ఈఓ సార శ్రీనివాస్‌పై విచారణ చేపట్టి ఈఓ సార శ్రీనివాస్‌పై బదిలీ వేటు వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వార్తల్లోకి ఎక్కిన మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గామాత దేవస్థానం ఈఓ సార శ్రీనివాస్ ఎట్టకేలకు బదిలీ అయ్యారు. నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని శివ్వంపేట మండలం చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయానికి రెగ్యులర్ ఈఓగా బదిలీ చేస్తూ మంగళవారం దేవాదాయ మిగతా 2లో..



మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం | 21 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8




# ప్రభుత్వ పథకాలు సకాలంలో అందాలి

**సిఎస్ శాంతి కుమారి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న**

**కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్**

సిద్దిపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలన్నీ సమర వంతంగా అందాలని సిఎస్ శాంతికుమారి అన్నారు. బుధ వారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతులకు రుణమాఫీ సొమ్ము చేరి నూతన రుణాలు అందేలా చూడాలన్నారు. సకాలంలో ఎరువులు అందేలా, గృహలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులను త్వరిత గతిన ఎంపిక చేసి ఇండ్ల మంజూరి పత్రాలను అందించాలన్నారు. జిఓ నెంబర్ 58, 59 పట్టాల పంపిణీ వేగంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో జరగాలన్నారు. ఆసరా



పెన్షన్‌లో లబ్ధిదారులు మరణించినట్లయితే వారి స్పౌజ్‌కు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జనవరి నాటికి గ్రామ పంచాయతీ భవనం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, డిఆర్‌డిఏ పిడి జయదేవ్ ఆర్య, డిఎఫ్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన దండయాత్ర షురూ

**ఎన్ని బంధులిచ్చినా మీ దుకాణాలు బంద్**

**కేసులకు బెదిరేది లేదు**

**బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్**

సిద్దిపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ ప్రతినిధి: దొర గడీల పాలనకు నాడు చరమగీతం పాడామని, మళ్లీ అదే రాజ్యాన్ని సృష్టించాలని చూస్తున్న దొరలపై బహుజన దండయాత్ర సిద్దిపేట కేంద్రంగా మొదలెడుతున్నామని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బహుజన దండయాత్ర పేరుతో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బహుజన పార్టీ కండువా వేసుకొని ప్రగతి భవన్‌లో పచార్లు చేసే రోజులు ఎంతో దూరంలో లేవని, అమరవీరుల ఆత్మల సాక్షిగా రాబోయేది బహుజన రాజ్యమేనన్నారు. తెలంగాణ ఉద్యమం బహుజనల బలంతోనే జరిగిందని, కానీ కేసీఆర్ మాత్రం బహుజనులంటే జెండాలు మోసేవారిగా, ఊడిగం చేసే వారిగానే భావిస్తూ వస్తున్నారని, దొరల గడీలను బద్దలు కొట్టే దమ్ము బహుజనులకు ఎందుకు లేదంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను ఏమార్చడానికి ఇన్ని తాయిళాలు ప్రకటించినా, ఎన్ని బంధులు ఇచ్చినా రాబోయే రోజుల్లో మీ ప్రభుత్వానికి బై బై చెప్పడం ఖాయమన్నారు. పేద పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం చేసి కేసీఆర్ కుటుంబ సభ్యుల పిల్లలు మాత్రం హై క్లాస్ కార్పోరేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారన్నారు. టీచర్లే లేనిది చదువులెట్లా చెప్తారని, సాక్షాత్తు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డియే 20 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబితే తూతూమంత్రంగా రాబోయే రోజుల్లో రాజకీయ లబ్ధి కోసం కేవలం 5049 పోస్టులకు నోటిఫికేషన్‌లు ఇవ్వడం స్వార్థం కాదా అన్నారు. చదువు ప్రశ్నించడం నేర్పుతుందని, అలాంటి ప్రశ్నించే హక్కు పేదోడికి ఉండొద్దనే లక్ష్యంగానే కేసీఆర్ దొర సర్కారు పని చేస్తుందన్నారు. అత్యున్నత పదవిలో కొనసాగిన సిద్దిపేట కలెక్టర్‌గా సేవలందించిన వెంకట్రామిరెడ్డి కేసీఆర్ కాళ్లు మొక్కి ఎమ్మెల్సీ అయ్యాడని, హైదరాబాద్ శివారు చుట్టూ వందల కోట్లు పెట్టి భూములు కొనే స్థాయి ఎలా




వచ్చిందన్నారు. మాట మాట్లాడితే కవిత అరెస్ట్ అంటూ, లిక్కర్ స్కామ్ అంటూ ఊదరగొట్టిన బీజేపి ఎందుకు కవితను అరెస్ట్ చేయలేదని, లోపాయికార ఒప్పందమే అడ్డుపడిందా అని ప్రశ్నించారు. బహుజనులంటే జెండాలు మోయడానికేనా, ఫామ్ హౌజ్‌లోకి వెళ్లడానికి పనికిరామా అన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు నాణ్యతతో చేపట్టాలి

**కోటమైసమ్మ ఆలయం చుట్టూ కోటలా నిర్మించాలి**

**అధికారులకు మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి సూచన**



గజ్వేల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ఇందిరా పార్కు నుండి కోట మైసమ్మ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులను నాణ్యతతో చేపట్టాలని గజ్వేల్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్.సి. రాజమౌళి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా పార్కు చౌరస్తా నుండి కోట మైసమ్మ వరకు జరుగుతున్న విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు వేదిక వద్ద ప్రస్తుతం బొడ్రాయి చుట్టూ అవసరమైన విస్తీర్ణం చేపట్టాలని సూచించారు. అతి పురాతనమైన కోట మైసమ్మ దేవాలయం చుట్టూ విస్తరణ పనుల జరపాలని, కోట గోడ మాదిరిగా నిర్మాణం చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయన వెంట కాల్వ శ్రీధర్ రావు, పురోహితులు దేశపతి రాజశేఖర్ శర్మ, నందబాల శర్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జకీయోద్దీన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, కౌన్సిలర్లు, నాయకులు , ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: మహిళలందరూ నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డిఆర్‌డిఏ పిడి జయదేవ్ అన్నారు. యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సిద్దిపేట ఆధ్వర్యంలో నడుస్తున్న టైలరింగ్, బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఉన్నతి పథకంలో ఎంపికైన వారికి ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్ మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రతి మహిళకు రుణాలు ఇవ్వడానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్ధంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ రవీందర్, డైరెక్టర్ రాజలింగం, సంస్థ సిబ్బంది నజీర్, నాగరాజు, స్వప్న, సుజాత, సరిత పాల్గొన్నారు.

## ఏడుపాయల ఈఓ సార శ్రీనివాస్ బదిలీ

**నూతన ఈఓగా మోహన్‌రెడ్డి**



పాపన్నపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ఏడుపాయల దేవస్థానం బంగారం విషయంలో విచారణ చేపట్టిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏడుపాయల వనదుర్గామాత దేవస్థానం ఈఓ సార శ్రీనివాస్‌పై వేటు వేసింది. శివ్వంపేట మండలం చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయానికి రెగ్యులర్ ఈఓగా బదిలీ చేస్తూ మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో సంగారెడ్డి జిల్లా గణేష్ గడ్డ ఆలయ ఈఓగా పని చేస్తున్న పి. మోహన్‌రెడ్డికి ఏడుపాయల దేవస్థానం ఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

# చట్టం చుట్టమైంది...!

మొదటి పేజీ తరువాయి..

ధర్మాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో సంగారెడ్డి జిల్లా గణేష్ గడ్డ ఆలయ ఈఓగా పని చేస్తున్న పి. మోహన్‌రెడ్డికి ఏడుపాయల దేవస్థానం ఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా ఎండోమెంట్ అధికారులు ఈఓ సార శ్రీనివాస్‌ను బదిలీ తోనే సరిపెట్టడం పట్ల జిల్లా ప్రజలు, భక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అం దరూ ఈఓ సస్పెండ్ అవుతారని భావించినా బదిలీతోనే సరిపెట్టడంతో ఎండో మెంట్ అధికారులపై భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఈఓ వద్ద భారీగా డబ్బు తీసుకున్నారని, అందుకే సస్పెండ్ వేటు వేయలేదని కొంతమంది ఆరోపిస్తున్నారు. ఈఓపై మెదక్ నియోజకవర్గానికి చెందిన అధికార బిఆర్ఎస్ పార్టీ పెద్ద నాయకుల కటాక్షం ఉందని ఇంకొందరు ఆరోపిస్తుండగా పాపన్నపేట మండలం లీడర్ల నిశ్శబ్దం వల్లే ఈఓపై తగిన వేటు పడలేదని మరికొందరు భక్తులు ఆరోపిస్తున్నారు. నిజానికి ఆలయ అభివృద్ధిని అడ్డుకుంటు న్నాడని అన్ని పార్టీల నేతలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తే ఈఓ సస్పెండ్ అయ్యేవాడనే చర్చ జరుగుతుంది.బ దిలీతో సరిపెట్టడం వలన మహా అయితే బదిలీనే కదా అని భవిష్యత్తులో వచ్చే ఈఓలు సైతం ఇదే పనిగా బంగారం దాచుకుంటారని ఆరోపిస్తున్నారు. ఎండోమెంట్ అధికారులపై పూర్తి స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు తునికి ఈఓ ఫిర్యాదు చేసినా సార శ్రీనివాస్‌కు క్లీన్ చిట్ ఇవ్వడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తునికిలో ఐదు తులాల బంగారు గొలుసు, చాకరిమెట్లలో నాలుగు తులాల గొలుసు ఇంట్లో పెట్టుకున్నాడని అక్కడి ఈఓ మోహన్‌రెడ్డి ఫిర్యాదు చేయడం అవాస్తవమా..? లేదా ఈఓ శ్రీనివాస్‌నే ఎండోమెంట్ ఉన్నతాధికారులు వెనకేసుకొస్తున్నారా అని ఆరోపిస్తున్నారు. జోగులాంబ ఆలయంలోనూ ఇదే వ్యవహారం ఆ మధ్య వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. దీంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కింది స్థాయి ఆలయ కార్యనిర్వహణాధికారులతో కుమ్మక్కై వాటాలు తీసుకుంటున్నారని భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఉన్నతాధికారుల కంటితుడుపు చర్యతో భక్తులు అసంతృప్తితోనే ఉన్నారని చెప్పక తప్పదు. ఈఓ సార శ్రీనివాస్ నుండి అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అందాయనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుడైతే ఒక న్యాయం, పలుకుబడి ఉన్న అధికారైతే మరో న్యాయమా అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఎవరు అవినీతికి పాల్పడినా ఎవరి ఖర్మకు వారే బాధ్యులవుతారని అనుకుంటున్నారు.

## నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత**



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి 28వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు సమావేశాలు నిర్వహించకూడదన్నారు. అవసరమైతే ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసు కోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలన్నారు.



## టిపిఆర్ ఆనంద్‌నగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమం

**హాజరైన మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి**

అమీన్‌పూర్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ ప్రతినిధి: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని టిపిఆర్ ఆనంద్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ చల్లగా చూడాలన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రజలందరు సుఖశాంతుల తో ఉండాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, భక్తిశ్రద్ధలతో భక్తులు గణనాథున్ని ఆరాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్‌రెడ్డి, రాజు డెవలపర్స్ బిల్డర్, రాజేష్, బిల్డర్ వంశీకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ఈటలకు బ్రహ్మరథం పట్టిన ముదిరాజ్ కులస్తులు

**రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని విమర్శ**

మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఏ ఒక్కరిని కూడా ముదిరాజ్ కులస్తులను ప్రకటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట భూంపల్లి మండల పర్యటనకు వస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు భూంపల్లి ముదిరాజ్ కులస్తులు వందల సంఖ్యలో స్వాగతం పలికారు. ముది





రాజ్ కులస్తులకు ఎమ్మెల్యే టికెట్ ప్రకటించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఐక్యతతో ఉంటేనే ఏదైనా సాధించవచ్చని ఈటల రాజేందర్ సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులను కేసీఆర్ అణిచివేయాలని చూస్తున్నారని ఆరో పించారు. రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి అధికార పార్టీకి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముదిరాజ్‌లకు సూచించారు. పార్టీలకు అతీతంగా బ్రహ్మరథం పట్టడంతో ఈటల రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపిటిసిలకు నిధులు విధులు ఇవ్వాలి

## -ఎంపిటిసిల వ్యవస్థపై నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సభ బహిష్కరణ... నిధులు ఇప్పించండి అంటూ కాళ్లు మొక్కిన ఎంపిటిసి



కొండపాక, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ఎంపిటిసిలుగా ఎన్నికయ్యాం... నాలుగు సంవత్సరాలు గడిచింది. ఒక్క పని చేయలేదు. నిధులు లేవు.... విధులు లేవు... ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాము. తమ వ్యవస్థంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. నిధులు విధులు లేని మేమెందుకు సభలో ఉండాలి... అంటూ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభను బహిష్కరించారు. బుధవారం కొండపాక మండలం సర్వసభ్య సమావేశం ఎంపిపి రాగల సుగుణదుర్గయ్య అధ్యక్షతన ప్రారంభమైంది. సభ ప్రారంభంలోనే సభ్యులంతా ముక్తకంఠంతో తమకు ఇవ్వాల్సిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇప్పటి వరకు వాటి అమలుకు నోచుకోలేదన్నారు. నిధులు విధులు ఇస్తారా... ఇవ్వరా.. అంటూ ప్రశ్నించారు. పదిహేను రోజుల్లో ఇవ్వకపోతే రాజీనామాలకు సైతం సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి



నియోజకవర్గంలోనే కొండపాక మండలం ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. మాకు జరుగుతున్న అన్యాయాన్ని మొరపెట్టుకుందాంటే మాకు సీఎం అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఊరికి వెళ్లినా గ్రామాల్లో ఏ పని చేయకుండా ప్రజల వద్ద తిరగలేకపోతున్నామని వాపోయారు. నిధులు ఇప్పించాలని ప్రాధేయపడుతూ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా ఎంపిపి సుగుణ దుర్గయ్య కాళ్లు మొక్కాడు. నిధులు విధులు ఇవ్వకపోతే ఎంపిటిసిల వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభలోకి రమ్మని ఎంత చెప్పినప్పటికీ సభను బహిష్కరించి సభ్యులు వెళ్లిపోయారు. దీంతో ఏమీ చేయలేక సభను నిర్వహించలేదు. ఎంపిటిసి సభ్యులు బాలాజీ, హరిత సంతోష్‌రెడ్డి, ఆంజనేయులు, అనసూయ కనకరాములు, భూములు గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, అజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సహాయం

### -గౌరాయపల్లి పాఠశాలలో బ్యాగుల పంపిణీ

### -ఫౌండేషన్ ఛైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి



కొమురవెల్లి, సెప్టెంబర్ 20, మనం న్యూస్: మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో పాఠశాలలోని పేద విద్యార్థులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందిస్తామని ఫౌండేషన్ ఛైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గౌరాయపల్లి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి ఎస్ఐ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు కొనసాగించాలని ఫౌండేషన్ ఛైర్మన్‌ను అభినందించారు. అనంతరం రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు కనసాగిస్తున్నామని, ముందుందు నిరుపేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఉపాధ్యాయులు భాస్కర్, కిషన్, రాజయ్య, నవీన్ కుమార్, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ రమణారెడ్డి, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, వల్లాద్రి అంజిరెడ్డి, నరసింహారెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మాట్ల మురళి, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపాకలో ఉచిత మెగా వైద్య శిబిరం



కొండపాక, సెప్టెంబర్ 20, మనం న్యూస్: మండల కేంద్రమైన కొండపాకలో సర్పంచ్ చిట్టి మాధురి ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో బిపి, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతోపాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకట్టు, గడ్డలు, కణతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలతోపాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 130 మందికి పరీక్షలు చేశారు. ఆపరేషన్ అవసరమైన 35 మందిని ఆసుపత్రికి రిఫర్ చేశారు. డాక్టర్లు సౌమ్య, సుమన, అవినాష్, బషీర్, శ్రీలత, సుధాకర్, నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

### ఎంపిపి పెద్ద బాల్ లావణ్య అంజన్ గౌడ్

ములుగు, సెప్టెంబర్ 20, మనం న్యూస్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి పెద్దబాల్ లావణ్య అంజన్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సాధారణ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక నిదులు మంజూరు చేసిందని, ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ మహమ్మద్ జహంగీర్, జెడ్పిటిసి సర్సంపల్లి జయమ్మ, అర్జున్ గౌడ్, వైస్ ఎంపిపి వీరన్నగారి దేవేందర్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్ధతి పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

తొగుట, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ ద్వారా అధిక సాంద్రత పద్ధతిలో విత్తన ఆర్‌సిహెచ్ 929 హైబ్రిడ్ పత్తి పంటను బుధవారం తొగుట మండలం బండారుపల్లి మెట్టు వద్ద రైతులు బాలస్వామిరెడ్డి, మల్లవ్వల పంటలను ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ పరిశోధన సంచాలకులు రఘురాంరెడ్డి సందర్శించారు. వరి పంటలో రైతు సాగు చేసిన ఆర్‌టిఆర్ 1200 సన్నరకం వరి మినీ కిట్‌ను పరిశీలించారు. క్షేత్ర



స్థాయిలో అధిక సాంద్రత విధానంలో పత్తి పంట దిగుబడి అంచనా వేయడానికి ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వరంగల్ సహాయ పరిశోధన సంచాలకులు ఉమారెడ్డి, తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రం డిఎఎటిటి శాస్త్రవేత్తలు శ్రీదేవి, పల్లవి, విజయ్‌కుమార్, వ్యవసాయ అధికారి మోహన్, విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతులు గంగుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గుట్టపై త్రిశూలం ఢమరుకం నిర్మాణ పనులు

## భూమిపూజ చేసిన ఆలయ ఛైర్మన్, ఆలయ అధికారి

## నేటితో ముగిసిన మల్లన్న ఆలయ ఛైర్మన్ పదవీకాలం

కొమురవెల్లి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఛైర్మన్ పదవి గత సంవత్సర సెప్టెంబర్ నెలతో మొదలుకొని నేటి వరకు సంవత్సరం కడవు వరకు కాలం ముగిసింది. అదేవిధంగా బుధవారం రోజున కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి గుట్టపై త్రిశూలం, ఢమరుకం నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గీస బిక్షపతి మాట్లాడుతూ మల్లన్న ఆలయంలో మల్లి కార్జున స్వామి దీవెనలతో, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లు ఛైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించారన్నారు. రెండు సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్నాను. అలాగే మందిరంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు నాకు ఎంతో సహకరించారని, మీ అందరి సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిలివేరు



సిద్ధప్ప, ఆలయ ఏఈఓ వైరాగ్యం అంజయ్య, గంగాపురం శ్రీనివాస్, సూపరిండెంట్ నేల శేఖర్, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది, పూజారులు, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# విలేకరి వీరేందర్‌పై దాడి చేసిన ఎంపిపిపై చర్యలు తీసుకోవాలి

## ప్రెస్‌క్లబ్ సభ్యుల డిమాండ్



దౌల్తాబాద్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గం సాక్షి విలేకరి వీరేందర్‌పై దాడి చేసిన అల్లాదుర్గం ఎంపిపి అనిల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్ సభ్యులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వార్తలు రా స్తావా... అని దుర్భాషలాడి విలేకరి వీరేందర్‌పై దాడి చేసిన ఎంపిపి అనిల్ రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని మండిపడ్డారు. విలేకర్లు ఏదైనా వార్త రాస్తే తప్పు ఒప్పును ఖండిం చాలి తప్ప విలేకర్లపై దాడులు చేయడం పత్రికా స్వేచ్ఛను హరిం చడమే అన్నారు. ఎంపిపి అనిల్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లింగాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు సంతోష్, ప్రెస్‌క్లబ్ సభ్యులు శంభులింగం, నగేష్, భాస్కర్ గౌడ్, యాదగిరి, బాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొడుగు నర్సింలును పరామర్శించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః తొగుట మండలం లింగంపేట గ్రామంలో గొడుగు నర్సింలుకు ప్రమాదవశాత్తు కాలికి గాయమైంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి బుధవారం నర్సింలును పరామర్శించారు. ప్రమాదం జరిగిన ఘటనపై ఆరా తీసి వైద్యుల సలహాలు పాటిస్తూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎంపిపి గాంధారి నరేందర్‌రెడ్డి, తొగుట మండల అధ్యక్షులు అక్కం స్వామి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శ

తొగుట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః తొగుట మండలంలోని వెంకట్రా వుపేటకు చెందిన మాజీ ఉప సర్పంచ్ పులిగారి లక్ష్మణ్ మాతృమూర్తి నర్సమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించగా విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలుతో కలిసి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. లక్ష్మణ్‌ను ఓదార్చి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ పిట్ల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి బాలకిష్టయ్య సోమవారం ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి





ఓదార్చారు. పరామర్శించిన వారిలో రైతుబంధు కమిటీ మండల సభ్యులు డబ్బికారి పెంటోజి, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగాళ్ల పర్శరాములు, నాయకులు పాత్కుల బాలయ్య, ఎర్రోళ్ల చంద్రం, బెజ్జనమైన శ్రీనివాస్, రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంగిటి బిక్షపతి, నాయకులు డీలర్ మల్లేశం, నాగరాజు, వెంకటేష్, పోచయ్య, అంకుశం, సుతారి రాంబాబు, డా. కుమార్, నర్సింలు, సుతారి రాంబాబు తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ భవనానికి రూ. 15 లక్షలు మంజూరు

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామ ముదిరాజ్ భవనానికి రూ.15 లక్షలు మంజూరు అయినట్లు సర్పంచ్ యాదలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి వైస్ ఛైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రోజున గ్రామంలో ముదిరాజ్ భవనానికి రూ. 15 లక్షల నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల సబ్బండ వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నార న్నారు. ముదిరాజ్‌లకు చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందా లని కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు గుర్తింపు కార్డులు అందించారని, సీఎం కేసీఆర్ నిరుపేదలకు అండగా పెద్ద కొడుకుగా నిలుస్తున్నారన్నారు. అనంతరం మంత్రి హరీష్‌రావు ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొన్నె జయమ్మ, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జూపల్లి మధు, మాజీ ఉప సర్పంచ్ కదుర్ల రాజు, రాగుల యాదయ్య, బోయిని పుల్లయ్య, అనమైన సత్యనారాయణతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# రసమయి నోరు అదుపులో పెట్టుకో

## కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శిస్తే ఊరుకోం

బెజ్జంకి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శిస్తే ఊరుకోబోమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకటి రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్‌లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ నాయకుడి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, తిరగబడు తామని హెచ్చరిస్తూ గత పది సంవత్సరాలు నువ్వు చేసిన అభివృద్ధిపై, మేము మా కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమైతే సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు నేర్పిన సంస్కారంతోనే తాము ఎమ్మెల్యేను తిట్టలేకపోతున్నామని ఎద్దేవా చేశారు. ఓడిపోతామనే భయం పట్టుకొని మతిభ్రమించి ఎమ్మెల్యే ఏం మాట్లాడుతున్నాడో తనకు అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు శానకొండ శ్రవణ్, మండల ఉపాధ్యక్షులు బోనగిరి రాజేందర్, బెజ్జంకి పట్టణ



అధ్యక్షులు బండిపల్లి రాజు, గ్రామశాఖ అధ్యక్షులు రంగోలి రాజు, మంద శేఖర్, ముత్తన్నపేట గ్రామ యూత్ అధ్యక్షులు సందీప్ రమేష్, నవీన్, రాములు, రవి, నాయకులు ఆపల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

### మొక్కలు నాటిన ముదిరాజ్‌లు



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడంలో ముందుండాలని ముదిరాజ్ నాయకులు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల టిహెచ్ఆర్ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న ముదిరాజ్ నియోజకవర్గ ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లకు అద్భుతమైన కళ్యాణమండపాన్ని ఫంక్షన్ హాల్‌ను నిర్మించి ఇచ్చిన మంత్రికి కృత్ఞతలు తెలుపుతూ మొక్కలు నాటుతున్నామన్నారు. అంతేకాకుండా మొక్కలను పరిరక్షించే బాధ్యతను కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్‌లు తుపాకుల బాల్‌రంగం, యమధర్మ ముదిరాజ్, మిద్దె రవి, మేడికాయల వెంకటేశం, బర్ల మల్లికార్జున్, తన్నీరు శ్రీనివాస్, గట్టు నర్సింలు, బైరి శంకర్, పడిగె ప్రశాంత్, తడకపల్లి వెంకట్, బైరి యాదగిరి, నర్సింలు, నంగునూరు, చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్, అర్బన్ పట్టణ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు సభ్యత్వ సేకరణ



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః పిఆర్‌టియుటిఎస్ దుబ్బాక అర్బన్ శాఖ వారి ఆధ్వర్యంలో పిఆర్‌టియుటిఎస్ సభ్యత్వ సేకరణ ప్రారంభించినట్లు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, చేర్వాపూర్ వార్డు ప్రాథమిక పాఠశాల, లచ్చపేట వార్డు ఆదర్శ పాఠశాల, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 5 వరకు ఉపాధ్యాయులందరికీ బదిలీలు, పదోన్నతులు పూర్తవుతాయని, త్వరలోనే పిఆర్‌సి కమిటీని వేసి మధ్యంతర భృతి కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు కూడా త్వరలోనే పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక అర్బన్ అధ్యక్షులు గాజుల రామచంద్రం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జనార్ధన్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుగోపాల చారి పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయల్దేరిన ఎంజేఎఫ్

### రాష్ట్ర కార్యదర్శి మరాఠి కృష్ణమూర్తి




జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమలు చేయాలని ఎంజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరాఠి కృష్ణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమాని ఢిల్లీకి బుధవారం విమానంలో బయల్దేరి వెళ్లిన వారిలో ఎంజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరాఠి కృష్ణమూర్తి, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఓరాకిల్ సాఫ్ట్‌వేర్ జోగురవి కుమార్, ఎంజేఎఫ్ జిల్లా కన్వీనర్ నవజీవన్‌లు ఉన్నారు. పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని వారు కోరారు.



## రామాలయ రథానికి రూ.1.50 లక్ష విరాళం అందించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు

దుబ్బాక, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల రామాలయ రథానికి గతంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం రోజున ధర్మాజీపేట రామాలయ కమిటీ సభ్యులకు స్వయంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు రూ.1.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాక నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు నేడు ఆలయ రథానికి రూ.1.50 లక్షలు ఇవ్వడం పట్ల ఆలయ కమిటీ తరుపున ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు కిష్టంగారి సుభాష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, నాయకులు సాయి గౌడ్, వెంకట్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, సుంకోజి ప్రవీణ్, రఘోత్తంపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, నిహాల్, శ్రీనివాస్, సుంకోజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృషితోనే రోడ్డు మంజూరు

### ఎల్లారెడ్డిపేట బిటి రోడ్డుకు రూ. 1.20 కోట్లు మంజూరు

### సీఎం కేసీఆర్, మంత్రి, ఎంపి చిత్రపటాలకు పాలాభిషేకం



తొగుట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో బిటి రోడ్లకు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషి వల్లే నిధులు మంజూరయ్యాయని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నిధుల మంజూరు పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపిటిసి ఏల్పుల స్వామి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎల్లారెడ్డిపేట ప్రధాన రోడ్డు నుండి రజక కాలనీకి, పెద్దమ్మ దేవాలయం నుండి గ్రామంలోని పాఠశాలకు వెళ్లే మట్టి రోడ్లకు ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృషితో నిధులు మంజూరుచేయడంతో గ్రామానికి మహర్దశ వచ్చిందన్నారు. బిటి రోడ్డు కోసం రూ. 1.20 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్న ఎంపికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దేవునూరి పోచయ్య, ఏఏంసి డైరెక్టర్ నందారం నరేందర్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, నాయకులు మొహినొద్దీన్, భాస్కర్, ప్రవీణ్, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః గ్రామాల్లో నిర్వహించే మెడికల్ క్యాంప్‌లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫయీమ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో మల్లారెడ్డి ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజల కోసం చేస్తున్న మెడికల్ క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి మల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో

# గణనాథునికి ఘనంగా పూజలు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని గణనాథున్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ అధ్యక్షులు పసులకాడి తిరుపతి మాట్లాడుతూ మిరుదొడ్డి మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గణనాథున్ని నెలకొల్పడం జరుగుతుందని, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు పెద్ద ఎత్తున హాజరై భగవంతుని ఆశీస్సులు పొందాలన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులుంటే కోరిన కోరికలు తీరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**కళాశాలకు నిధుల మంజూరీకై ఎంపి దృష్టికి తీసుకువెళ్తా**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి**



మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్‌గా దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మిరుదొడ్డి మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎంపిక కావడం పట్ల మిరుదొడ్డి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో కళాశాల అధ్యాపకుల బాధ్యత చాలా కీలకమన్నారు. కళాశాలకు అవసరమైన నిధులను ఎంపి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమకూర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు గొట్టం బైరయ్య, గొల్ల రాములు, పర్శరాములు గౌడ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌కు తంజిముల్ మజీద్ కమిటీ మద్దతు



గజ్వేల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని గజ్వేల్ నుండి కేసీఆర్‌కు మద్ధతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం చేస్తున్నట్లు గజ్వేల్ పట్టణ తంజిముల్ మజీద్ కమిటీ ముస్లిం మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డితో కలిసి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు తీర్మాణపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ తంజిముల్ మజీద్ కమిటీ సదర్ సయ్యద్, యూసుపుద్దీన్, హజ్ కమిటీ డైరెక్టర్ జాఫర్ ఖాన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, కౌన్సిలర్లు ఎం.ఏ. రహీం, మొహమ్మద్ సమీర్, కో ఆప్షన్ సభ్యులు ఉమర్, ఇస్మాయిల్, మహమ్మద్ రియాజ్, షేర్ అలీ, అబ్దుల్లా, ఇమాముద్దీన్, సలీం, పాష, చాంద్ పాషా, ఇక్బాల్, జహీర్, సిరాజ్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన

# అంగన్‌వాడి ఉద్యోగులు

సంగారెడ్డి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయాన్ని అంగన్‌వాడి ఉద్యోగులు బుధవారం ముట్టడించారు. రెండు గంటలకు పైగా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయడంతో గేట్‌కు తాళం వేశారు. డిఆర్ఓ నగేష్ వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇవ్వడంతో అంగన్‌వాడి ఉద్యోగులు ఆందోళన విరమించారు. సమస్యలు పరిష్కరించే వరకు అంగన్‌వాడి ఉద్యోగుల ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, జిల్లా అధ్యక్షులు మల్లేశం, కార్యదర్శి రాజయ్య, సాయిలు, యాదగిరి బాబు రావు, నాగేశ్వర్‌రావు, మంగ, శశికళ, ప్రవీణ్, శోభ, ఇందిర తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ ఏర్పాటు పట్ల

# గ్రామస్తుల ఆగ్రహం

**గ్రామపంచాయతీ ట్రాక్టర్‌తో కనీల తొలగింపు**



మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేయడంతో మిరుదొడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది సినిమా టాకీస్ స్థలంలో వేసిన వెంచర్‌లోని ప్లాట్లను గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో తొలగించారు. ఈ వెంచర్‌పై ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ప్లాట్లు వేసిన కనిలను తొలగించినట్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తెలిపారు. గతంలో పలుమార్లు 'మనం' దినపత్రికలో ప్రచురించిన కథనాలతో అధికార యంత్రాంగం స్పందించి నోటీసుల జారీతోపాటు డిటిసిపి లేని ప్లాట్లను గ్రామ పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్‌తో చదును చేసి తొలగించారు.



## వినాయక నవరాత్రి వేడుకలు

# సంతోషంగా జరుపుకోవాలి

**మున్సిపల్ ఛైర్మన్ ఎన్.సి. రాజమౌళి, ఏసిపి రమేష్**



గజ్వేల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః గజ్వేల్ మున్సిపల్ వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు సంతోషంగా శాంతియుతంగా జరుపుకోవాలని గజ్వేల్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్.సి. రాజమౌళి, ఏసిపి రమేష్‌లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తొమ్మిదిరోజుల



పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక పండుగను కలిసిమెలిసి జరుపుకోవాలని, సాధ్యమైనంత త్వరగా ఊరేగింపు ప్రారంభించి రాత్రి పది గంటల వరకు ఊరేగింపు ముగించాలని కోరారు. మున్సిపల్ ఆధ్వర్యంలో చెరువు కట్టలపై అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, వినాయకుల నిమజ్జనం ప్రాంతంలో క్రేన్‌లు, చెరువు కట్ట పరిసరాలు గ్రావెల్‌తో చదును చేసి బారికేడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని, యువతకు ఏదైనా సమస్య ఉంటే మున్సిపల్ శాఖ లేదా పోలీస్ శాఖ వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్, కమీషనర్ విద్యాధర్, సిఐలు జాన్‌రెడ్డి, రంగకృష్ణ, తిరుపతి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ న్యూట్రీషన్ కిట్‌తో తల్లికి

# బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**కౌన్సిలర్లు బొగ్గుల చందు, విద్యారాణి శ్రీధర్**



గజ్వేల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః పోషకాహార వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం అంగన్‌వాడి కేంద్రం – 2లో జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు బొగ్గుల చందు, విద్యారాణి శ్రీధర్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పుట్టబోయే పిల్లల ఆరోగ్యంగా ఉండాలని కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ అందిస్తుందని, తల్లులు ఆరోగ్యంగా, బలంగా ఉన్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు. కావున తల్లులు ఆరోగ్యం పట్ల అవగాహనతో ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రతిరోజు పాలు, గుడ్లు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు పుష్ప, లక్ష్మి, కృష్ణవేణి, విజయ, నిర్మల, ఆశ వర్కర్లు మంజుల, స్వప్న, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## 18 ఏండ్లు నిండిన వారందరికీ ఉచిత లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ

### టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః డ్రైవింగ్ వచ్చి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా లైసెన్స్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ తెలిపారు. బుధవారం సంగారెడ్డి టౌన్‌లో శ్రీరాంనగర్ కాలనీలో యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్‌కు రామ్‌నగర్ కాలనీవాసులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా లైసెన్స్ అందించడమే తన లక్ష్యమని, తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి పథకాలను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గ అభ్యర్థిగా తనను ప్రకటించారని, మీ మద్ధతు, ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, నాయకులు జైపాల్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, జివి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు

### సిద్దిపేట భారత జాగృతి అధ్యక్షులు శ్రీధర్‌రావు



సిద్దిపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ ప్రతినిధిః ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే నేడు మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చిందని సిద్దిపేట భారత జాగృతి అధ్యక్షులు పర్వతనేని శ్రీధర్ రావు అన్నారు. బుధవారం రోజున హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం ఎమ్మెల్సీ కవిత జాతీయ స్థాయిలో పోరాటం చేపట్టారని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలను కలిసి బిల్లుకు మద్ధతు కూడగట్టిందన్నారు. పార్లమెంట్‌లో నేడు మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన దీక్ష ఫలితంగానే నేడు బిల్లు ఆమోదించబడిందని, ఇదంతా ఎమ్మెల్సీ కవిత ఘనతే అన్నారు. ఆమె పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం కదిలి వచ్చి చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిర్వేషన్ కల్పించిందని, ఇది మహిళలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత అని కొనియాడారు.

# లబ్ధిదారులకు పథకాలు సకాలంలో అందేలా చూడాలి

### సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గంలో దళిత బంధు, బిసి, మైనార్టీ బంధు, గృహలక్ష్మికి సంబంధించిన పథకాలు లబ్ధిదారులకు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ శరత్‌ను కలిసి కోరారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు, అభివృద్ధి పనులపై ఆయన కలెక్టర్‌తో చర్చించారు. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు త్వరగా అందించాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. లబ్ధిదారులందరికీ ఆయా పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గజ్జి మైదానంలో నిర్మించిన 35 షెటర్‌లు త్వరగా లబ్ధిదారులకు కేటాయించేలా చూడాలని, నాల్సాబ్ గడ్డలోని బొబ్బిలికుంట చెరువు డిస్మెటల్ సమయంలో చెరువు పక్కన అనేక కుటుంబాలు ఇండ్లు కోల్పోయాయని, వారికి వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు లేదా తగిన నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. బేగంపేట గ్రామంలో మత్స్యకారుల కమ్యూనిటీ హాల్‌కు 1500 గజాల స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా సంగారెడ్డి టౌన్ రాజంపేటలో



ఓం శాంతి భవనానికై 400 గజాల స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు.

## డ్వాక్రా గ్రూపు ద్వారా కత్తుల కమలకు పిండిగిర్ని మంజూరు

### ప్రారంభించిన సర్పంచ్ ప్రశాంతి నరేందర్



జిన్నారం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో డ్వాక్రా గ్రూపులో మంజూరైన పిండిగిర్ని విలువ రూ.70 వేలు అందులో రూ. 35 వేలు సబ్సిడీతో కత్తుల కమలకు మంజూరయ్యింది. కావున మంగంపేట గారమ సర్పంచ్ ప్రశాంతి నరేందర్ పిండిగిర్నిని బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు ద్వారా సబ్సిడీ కింద మంజూరైన పిండిగిర్ని లబ్ధిదారి కత్తుల కమలకు ఉపాధి కలిగిందని డ్వాక్రా గ్రూపు మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతుందని సర్పంచ్ అన్నారు. తమ చేతుల మీదుగా పిండిగిర్ని ప్రారంభించిన కమలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మున్ముందు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్క నాగరాజు, ఏపిఓ నరేందర్, విఓ రేణుక నాగలక్ష్మి, కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి సేవలు ఆదర్శనీయం



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః రాజకీయాలలో నేటి మహిళలకు ఎంపిటిసి మెరుపుల సరస్వతి సేవలు ఆదర్శనీయమని సిద్దిపేట రూరల్ జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి గౌడ్ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం ఎంపిపి ఉపాధ్యక్షులు శేరుపల్లి యాదగిరి అధ్యక్షతన బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో చిన్నగుండవెల్లి గ్రామ దివంగత ఎంపిటిసి మెరుపుల సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తు చేశారు. ఆమె అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## మంత్రి హరీష్‌రావు పరామర్శ



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామ ఎంపిటిసి, మాజీ ఎంపిపి, సీనియర్ నాయకురాలు మెరుపుల సరస్వతి అకాల మృతి పట్ల రాష్ట్ర మంత్రి హరీష్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం చిన్నగుండవెల్లి గ్రామంలోని వారి నివాసంలో ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దోబి గల్లీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇందూర్ కళాశాల విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించి ప్రమాద ఘటన తనను కలిచివేసిందని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు డీట్ సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల టిఎస్‌కేసి కో ఆర్డినేటర్‌డా. శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో టిఎస్‌కేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో 25 రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో పదవ తరగతి నుండి పిజి వరకు అర్హత కలిగిన వారందరూ పాల్గొనవచ్చన్నారు. గురువారం రోజున అర్హతకు సంబంధించిన జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

# ఘనంగా జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు

## ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా వారిలోని నైపుణ్యంతో పాటు మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులు దేశానికి అందించడానికి అవకాశం కలుగుతుందని, ఇందుకు ఎస్‌జిఎఫ్ క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను బుధవారం రోజున స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన విద్యార్థులతో నిర్వహించిన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి



విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రభుత్వం ప్రతి ఏటా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా పోటీలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంచేలా వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇప్పటికే పటాన్‌చెరులోని మైత్రి మైదానాన్ని రూ.7 కోట్లతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఐదెకరాల విస్తీర్ణంతో వివిధ మండలాల్లో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుండే క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు సైతం విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలోజెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్, ఏఎంసి ఛైర్మన్ విజయ్ కుమార్, ఎంపిపిలు సుష్మశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటిసిలు సుప్రజా వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్‌లు పాండురంగారెడ్డి, రోజా బాల్‌రెడ్డి, లలిత సోమిరెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, ఆత్మకమిటీ ఛైర్మన్ కుమార్ గౌడ్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ అమూల్య, సిఐ లాలూ నాయక్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి శ్వేత

**-క్రైమ్ రేటు తగ్గించేలా సమన్వయంతో విధులు నిర్వహించాలి**

**-ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచన**

కొండపాక, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌ను బుధవారం సందర్శించి పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు, అబాండెడ్ వాహనాలు పరిశీలించి త్వరగా డిస్పోజల్ చేయాలని ఎస్ఐ పుష్పరాజ్‌కు సూచించారు. 5ఎస్ అమలును పరిశీలించి ఫైల్ సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేసి, నామినల్ రోల్స్‌ను పరిశీలించి హెచ్‌ఆర్ఎంఎస్ తనిఖీ చేసి అలర్ట్ చేసిన డ్యూటీల ప్రకారం నామినల్ రోల్‌లో ఉండాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదువుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారేటివ్ స్టేట్‌మెంట్‌ను పరిశీలించి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను పెండింగ్, ట్రయల్‌లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ఇంటరాక్టివ్ సెషన్‌లు నిర్వహించారు. అదేవిధంగా సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.




# ప్రత్యేక బస్సులు నడపాలి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ః విద్యార్థులు సకాలంలో కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లేందుకు ఉదయం ప్రత్యేక బస్సులను నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామ కూడలి వద్ద విద్యార్థులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. సుమారు 4 గంటల పాటు వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ధర్నా వద్దకు చేరుకొని సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలపడంతో విద్యార్థులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అఖిల్, నిఖిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.